ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.3, కనిష్ఠం 18.7
ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
శుక్రవారం 11 ఏప్రిల్ 2025



అంబేద్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్ల విడుదల

ఆదిలాబాద్ అర్బన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ఈనెల 14న ఇంద్రవెల్లి మండలకేంద్రంలో నిర్వహించే అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని మాలసంక్షేమ సంఘం అధ్యక్షుడు కొప్పుల రమేష్ అన్నారు. గురువారం న్యూహౌజింగ్‌బోర్డు కాలనీలోగల సంఘ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జయంతి ఉత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుధాకర్, గౌరవనీయ అధ్యక్షుడు మేకల మల్లయ్య, కోషాధికారి ప్రభాకర్, సీనియర్ నాయకులు బేరదేవన్న, సింగరి అశోక్, స్వామి, రవి, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.


పానీ యుద్ధం

- ఆదివాసీ గిరిజనులకు తప్పని నీటి కష్టాలు
- ఆ ఊరికి వ్యవసాయ బావే దిక్కు
- కోడికూయక ముందే బావి వద్దకు పరుగులు
- పట్టింపు లేని అధికారులు

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా.. నేటికీ ఆదివాసీలు తాగునీటికి అల్లాడుతూనే ఉన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా ఆదివాసీల జీవన స్థితిగతులు మారడం లేదు. జిల్లాలోని తలమడుగు మండలం కొండపైన ఉండే రత్నాపూర్ గ్రామస్థులు కోడి కూయకముందే పిల్లాపాపలతో వ్యవసాయ బావుల వద్దకు పరుగులు తీస్తున్నారు. 500 మంది జనాభా గల ఈ గ్రామంలో వేసవి వచ్చిందంటే తాగునీటి కోసం పడే కష్టలు అన్నీ ఇన్నీ కావు. ఉదయం 4 గంటలకే ఊరి ప్రజలంతా ఎడ్లబండ్లు, మోటార్ సైకిళ్లు, ఏమీ లేనివారు నెత్తిన బిందెలతో కాలినడకన పానీపట్టు యుద్ధం చేస్తున్న దయనీయ పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

(ఆంధ్రజ్యోతి, తలమడుగు)

7



- తాగునీటి కోసం వ్యవసాయ బావి వద్ద గుంపుగా ఆదివాసీ గిరిజనులు




- నీటిని కాలినడకన మోసుకెళ్తున్న గిరిజనులు



రత్నపురంలో అడుగంటిన బావి

పంట అమ్మేందుకు పడిగాపులు!



- జిల్లాలో ఇంకా ప్రారంభం కాని జొన్నపంట కొనుగోళ్లు
- అత్యవసరాల పేరిట దళారులకు అమ్మేసుకుంటున్న రైతులు
- వెంటాడుతున్న అకాల వర్షాల భయం
- అధికారుల నిర్లక్ష్యంతో తప్పని ఎదురుచూపులు

ఆదిలాబాద్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : ఎన్నో అష్ట కష్టాలు పడి పంటలను సాగుచేసిన దిగుబడులను అమ్మేందుకు రైతులు పడిగాపులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. జొన్నపంట కొనుగోళ్ల మరింత ఆలస్యం కావడంతో కొంతమంది రైతులకే మద్దతు దక్కే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో అంతంత మాత్రంగానే సాగునీటి వనరులు కనిపిస్తున్నాయి. దీంతో యాసంగి సీజన్‌లో రైతులు ఎక్కువగా ఆరుతడి పంటలనే సాగు చేశారు. ఇందులో ప్రధానంగా జొన్న, మొక్కజొన్న, శనగ తదితర పంటలు సాగయ్యాయి. ఇప్పటికే మొక్కజొన్న, శనగ పంటల కోతలు పూర్తి కావడంతో మొక్కజొన్న పంట గత పక్షం రోజుల క్రితం నుంచి దిగుబడులు చేతికి వస్తున్నాయి. అయినా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయక పోవడంతో రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఈ యేడు 70వేల ఎకరాలలో మొక్కజొన్న పంట సాగయ్యింది. ఈ సారి వాతావరణ పరిస్థితులు అనుకూలించిన సరిపడ నీటి తడులు అందక పోవడంతో అంతంత మాత్రంగానే దిగుబడులు కనిపిస్తున్నాయి. దీంతో ఎకరాకు 8 క్వింటాళ్ల నుంచి 10 క్వింటాళ్ల వరకు దిగుబడులు వస్తున్నాయని అన్నదాతలు చెబుతున్నారు. ఈ లెక్కన సుమారుగా 8లక్షల క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కానీ ప్రతీ సారి కొనుగోళ్ల ప్రక్రియ ఆలస్యం కావడంతో సగం పంట దళారుల పాలవుతోంది. సగం పంట అమ్మిన తర్వాత కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా పెద్దగా ప్రయోజనం ఉండదంటున్నారు.

కొనుగోళ్ల పై ఇంకా సందిగ్ధం

జొన్నపంట కొనుగోళ్లపై ఇంకా సందిగ్ధ పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఇటీవల కలెక్టర్ త్వరలోనే పంట కొనుగోళ్లను చేపడతామని ప్రకటించారు. అయితే కొనుగోళ్ల ప్రారంభంపై అధికారులు ఇంకా స్పష్టత ఇవ్వకపోవడంతో అన్నదాతలు అయోమయానికి గురవుతున్నారు. ప్రతియేటా జొన్న కొనుగోళ్లలో నిండు నిర్లక్ష్యమే కనిపిస్తుంది. అసలు సాగు విస్తీర్ణం దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసిన ముందుచూపు లేకుండాపోతోంది. పంటవేసిన తర్వాత నాలుగైదు మాసాల పాటు సమయం ఉంటుంది. కాని ప్రతీసారి పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఉంటే ఎదురు చూసే అవకాశం ఉండదు. దీంతో వచ్చిన దిగుబడులు వచ్చినట్లుగానే అమ్ముకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించిన కొనుగోళ్ల చేపట్టకపోవడంతో ఎలాంటి ప్రయోజనమూ ఉండదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇకనైనా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు జొన్నపంటను అమ్ముకునే అవకాశం ఉంటుంది. పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తే ఇబ్బందులుండవని రైతులు పేర్కొంటున్నారు.

ఆలస్యం చేస్తే భారీ నష్టం

పంట చేతికొచ్చి పక్షం రోజులు గడుస్తున్న ప్రభుత్వం ఇంకా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదు. దీంతో అన్నదాతలు ఆదరబాదరగా అమ్మేసుకుంటు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ యేడు క్వింటాకు మద్దతు ధర రూ.3371 ప్రభుత్వం నిర్ణయించింది. కానీ ప్రైవేట్ వ్యాపారులు క్వింటా జొన్నలను రూ.2వేల నుంచి రూ.2వేల 500ల వరకు కొనుగోలు చేస్తున్నారు. దీంతో క్వింటాకు రూ.500 నుంచి రూ.వెయ్యి వరకు నష్టపోవాల్సి వస్తోంది. నగదును ఆశచూపుతున్న దళారులు రైతుల నుంచి తక్కువ ధరకే జొన్న పంటను కొనుగోలు చేస్తున్నారు. ఎండల తీవ్రతకు పంటను ఆరబెట్టె ఓపిక లేక రైతులు స్థానికంగానే అమ్మేసుకుంటున్నారు. దళారులే నేరుగా ఇంటికి వచ్చి రైతులను మభ్యపెడుతు పంటను కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 14 తేమశాతం ఉన్న జొన్నలను మాత్రమే మార్క్‌ఫెడ్ అధికారులు కొనుగోలు చేస్తారు. ఆపై తేమ శాతం ఉంటే కొనుగోలుకు అవకాశం ఉండదు. ఇప్పటి వరకు ఎకరాన ఎన్ని క్వింటాళ్లను కొనుగోలు చేస్తారనే దానిపై స్పష్టతను ఇవ్వడంలేదు. ఈసారి కూడా కొనుగోళ్లకు పరిమితులువిధిస్తే పరిస్థితులు ఏమిటన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

భయపెడుతున్న ఈదురుగాలులు

వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో అకాల వర్షాలతో అన్నదాతలను భయం వెంటాడుతోంది. పంట నూర్పిడిని పూర్తిచేసిన రైతులు కల్లాలపై ఆరబెడుతూ కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే గత రెండు మూడురోజులుగా జిల్లాలో ఈదురు గాలుల బీభత్సం, మబ్బులు కమ్ముకోవడంతో ఆందోళన కనిపిస్తోంది. అకాల వర్షాలకు పంట దిగుబడులు తడిసిపోతే పంట నాణ్యత దెబ్బతినే

ఎప్పుడు కొంటారో అర్థం కావడం లేదు

- చింతలపెల్లి ప్రవీణ్‌రెడ్డి (రైతు, తలమడుగు)



జొన్న పంట చేతికి వచ్చి పక్షం రోజులు గడుస్తోంది. కొనుగోళ్లు ఎప్పుడు చేపడుతారో ఏమీ అర్థం కావడం లేదు. మండి పోతున్న ఎండల్లోనూ పంట కుప్పల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోంది. నిత్యం ఉదయం నుంచి రాత్రి వరకు జొన్న పంటను ఆరబోసేందుకే సమయం సరిపోతోంది. అధికారులకు ముందుచూపు లేదు. ఇప్పటికైనా వెంటనే కొనుగోలు చేస్తే రైతులకు ఇబ్బందులుండవు. ఖరీఫ్ సమయం దగ్గర పడుతోంది. వేసవి పనులను పూర్తి చేసేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

రక్తహీనత బారిన పడకుండా ప్రజలను చైతన్యపర్చాలి: కలెక్టర్

నార్నూర్, ఏప్రిల్10 (ఆంధ్రజ్యోతి): రక్తహీనత బారిన పడకుండా సంపూర్ణ పోషకాహారంపై అవగాహన కల్పించి ప్రజలను చైతన్య పర్చాలని అంగన్‌వాడీ అధికారులు, కార్యకర్తలను కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. మండలంలోని నడ్డంగూడ గ్రామం మినీ అంగన్‌వాడీకేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణపక్షంలో రక్తహీనతపై ప్రజలకు అవగాహన కార్యాక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతీఒక్కరికి సంపూర్ణ పోషకాహారం అందించే దిశగా పోషణపక్షం-2025 పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 8 నుంచి 22 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ చిన్నారులు భోజనంచేసే సమయంలో చేతులు ఎలా శుభ్రంచేసుకోవాలో అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే బాలమృతం, పౌష్టికాహారం, మధ్యాహ్నం భోజనంతో పాటు కోడిగుడ్డును ఐరన్ ఫోలిక్ మాత్రలను తప్పనిసరిగా గర్భిణీ, బాలింతలు, విద్యార్థులు తీసుకోవాలని, రక్తహీనత నుంచి బయటపడాలన్నారు. జిల్లాను అనీమియా ముక్త్‌గా తీర్చిదిద్దేలా ప్రతీ జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలో అనిమియా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఏప్రిల్14న నిర్వహించే వీహెచ్‌ఎస్‌ఎన్‌డీని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ఎఫ్‌ఏసీ మిల్కా, తహసీల్దార్ రాజలింగు, ఎంపీడీఓ జవార్, పీఆర్‌డీఈ జాడి లింగన్న, ఎంపీఓ సాయిప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు, సంబంధిత అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

ఇచ్చోడ, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): గంజాయి తరలించినా, విక్రయించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ జుల్ఫీకర్ అహ్మద్ అన్నారు. గురువారం మండలంలోని దేవులనాయక్‌తండా గ్రామంలో విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా జాట్వే మాన్‌సింగ్ అనేవ్యక్తి ఇంటి ముందు ఉన్న సుమారు 325 గ్రామాల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు గంజాయిని స్వాధీనం చేసుకుని మాన్‌సింగ్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. గంజాయివిక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో గంజాయి విక్రయిస్తే ఆబ్కారీశాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. సమాచారం అందించిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆబ్కారీ శాఖ అధికారులు పేర్కొన్నారు.

కథా రచనలో లక్ష్మీపూర్ విద్యార్థిని ప్రతిభ

జైనథ్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌కు చెందిన మాజీ రాజు బాలసాహిత్య పీఠంపై నిర్వహించిన కథారచన పోటీల్లో జైనథ్ మండలంలోని లక్ష్మీపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని హెడావ్ యోగిత ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల హెచ్‌ఎం పోరెడ్డి అశోక్ గురువారం తెలిపారు. 2025 సంవత్సరానికి నిర్వహించిన కథా రచనపోటీల్లో హెడావ్ యోగిత రాసిన నిజాయితీగా చదువు అనే కథ ప్రత్యేక బహుమతికి ఎంపికైంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని 541మంది విద్యార్థుల తమ కథలను ఉత్తమ కథలుగా ఎంపిక చేసినట్లు నిర్వాహకులు మాజీ రాజు కామేశ్వర్‌రావు తెలిపారు. త్వరలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో విద్యార్థికి ప్రశంసాపత్రం మెమోంటో నగదు బహుమతలో పాటు చందమామ కథల పుస్తకాలను అందించి సత్కరించనున్నారు. సందర్భంగా విద్యార్థిని యోగితను ఉపాధ్యాయులు హనుమంత్‌రావు, బి. నారాయణ, రహీం, రాజేశ్వర్, పి.నారాయణ, మహేశ్, విలాస్‌లతో పాటు లక్ష్మీపూర్ గ్రామపెద్దలు అభినందించారు.

సమస్యలు పరిష్కరించాకే బ్రిడ్జి పనులను చేపట్టాలి

- అధికారులకు విన్నవించిన తలమడుగు గ్రామస్థులు

తలమడుగు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో రుయ్యాడి రైల్వేగేటు వద్ద నిర్మిస్తున్న అండర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటిని పరిష్కరించాకే పనులు చేపట్టాలని తలమడుగు గ్రామ రైతులు ఆదిలాబాద్ ఆర్డీవో వినోద్, రైల్వేశాఖ అధికారులకు విన్నవించారు. రుయ్యాడి రైల్వేగేట్ వద్ద నిర్మాణం చేపడుతున్న అండర్ రైల్వేబ్రిడ్జి నిర్మాణంతో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. అంతేకాకుండా గ్రామసమీపంలో మినీ అండర్‌బ్రిడ్జి పనులను ముందుగా చేపట్టాలని గ్రామస్థులు అధికారులకు విన్నవించారు. వెంటనే స్పందించిన అధికారులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని ఆర్డీవో రైల్వేఅధికారులకు ఆదేశించారు. ఇందులో తహసీల్దార్, రైల్వేశాఖ అధికారులు, గ్రామసులు నెత్తుల గంగన్న, ఆసం రవి, ప్రవీణ్‌రెడ్డి, నారాయణ, మాజీ ఎంపీటీసీ చంటి, రవికాంత్, తదితరులు పాల్గొన్నారు.



అండర్ రైల్వేబ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అధికారులు



మర్లపల్లి పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో

బోథ్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గురుదేవ్‌నగర్ నిగినితండా, మరలపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను గురువారం బోథ్ ఎంపీడీవో రమేష్ తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు తీరుతోపాటు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో చేపట్టిన పనులను పరి శీలించారు. మధ్యాహ్నభోజనాన్ని విద్యార్థులకు మెనూప్రకారం అందించాలని సూచించారు. ఈసందర్భంగా మరలపెల్లి గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సమావేశమై పాఠశాలలో కొనసాగుతున్న విద్యాబోధన పరిశీలించారు. ఎంపీడీవో వెంట పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు హనుమాన్లుతో పాటు ఆయా గ్రామాల కార్యదర్శులు ఉన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఆదిలాబాద్‌రూరల్, ఏప్రిల్10 (ఆంధ్రజ్యోతి): యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆదిలాబాద్ 1టౌన్ సీఐ సునీల్ కుమార్ సూచించారు. గురువారం ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ పట్టణంలో వీధి నాటకం వేయించారు. డ్రగ్స్ వల్ల యువత తన జీవితాన్ని ఎలానాశనం చేసుకుంటుందో నాటక రూపంలో వివరించారు. నార్కోటిక్, పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఒకరి అరెస్ట్

బోథ్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేరా గ్రామం నుంచి 125 గ్రాముల గంజాయిని బోథ్ గ్రామానికి తెస్తుండగా మట్ట అందు అనే వ్యక్తిని పట్టుకున్నట్లు బోథ్ సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

టీజీఎంఎస్ఐడీసీ చైర్మన్‌గా రుక్మారెడ్డి నియామకం

బోథ్, ఏప్రిల్10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన డాక్టర్ రుక్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. చైర్మన్‌గా నియామకం పట్ల రుక్మారెడ్డి సంతోషం వ్యక్తంచేశారు.

కౌటా(బి), దన్నూర్‌లో మద్యం పట్టివేత

బోథ్, ఏప్రిల్10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కౌటా(బి), దన్నూర్‌లో బెల్టుషాపుల ద్వారా మద్యం విక్రయిస్తున్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు బెల్టుషాపులపై దాడులు చేసి మద్యం బాటిళ్లను పట్టుకున్నట్లు సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై ప్రవీణ్ తెలిపారు. కౌటా(బి)లో రూ.90వేల విలువైన మద్యం, దన్నూర్ గ్రామంలో లక్షా34వేల విలువైన మద్యం పట్టుకునట్లు చెప్పారు. మద్యంతో పాటు మద్యం విక్రయిస్తున్న వ్యక్తులపైనా, బెల్టుషాపు నిర్వాహకులపైనా, వీడీసీ సభ్యులపైనా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీడీసీల ఆధ్వర్యంలో మద్యం వేలం నిర్వహించవద్దని పేర్కొన్నారు.

కలెక్టర్‌ను సన్మానించిన డీఐఈఓ

ఆదిలాబాద్‌రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ రాజర్షిషాను ఇంటర్‌బోర్డు అధికారి జాదవ్ గణేష్‌కుమార్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఇటీవల స్కోచ్ అవార్డ్ అందుకున్న నేపథ్యంలో, జిల్లాలో ఇంటర్ మూల్యాంకనం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో సత్కరించారు. ఆయనతో పాటు భగవాండ్లు, సూర్యప్రకాశ్, మోసిన్ ఉన్నారు.

గిరిజన విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

తలమడుగు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని మాజీ జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి అన్నారు. గురువారం గ్రామంలోని కప్పర్‌దేవి, గిరిజన పాఠశాలలను సందర్శించారు. మాజీ జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కళ్యాణలక్ష్మి రాజేశ్వర్, గ్రామస్థులు పాఠశాలలోని నీటి సమస్య, కాంపౌండ్‌వాల్ సమస్య గురించి వివరించారు. పది రోజులలో బోరు వేయించి నీటి సమస్యని పరిష్కరిస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో మాజీఎంపీటీసీ వెంకన్నయాదవ్, మాజీసర్పంచ్ జంగుబాయి, ఉపాధ్యాయులు ప్రపోల్ చందర్‌రెడ్డి, గ్రామపటేల్ కోరంగుల శ్రీనివాస్, దినకర్, జయరాం, రావుల నారాయణ, విద్యార్థులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న గోక గణేష్‌రెడ్డి

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అన్నారు. గురువారం పోలీసు ముఖ్యకార్యాలయంలో ట్రాఫిక్ సిబ్బందితో ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో ఎత్తకుండా ప్రజలకు ట్రాఫిక్‌ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. విధులు నిర్వర్తించే క్రమంలో బాడీఆన్ కెమెరాలను ధరించి డ్రంక్‌అండ్‌డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుత ఎండాకాలం దృష్ట్యా ట్రాఫిక్ సిబ్బంది మండుటెండలో విధులు నిర్వర్తిస్తున్న కారణంగా వారికి ఎండ తీవ్రతను తట్టుకునేలా మంచినాణ్యతతో కూడిన బ్రాండెడ్ కంటి అద్దాలను అందజేశారు. ఈ అద్దాలను సిబ్బంది ప్రతీఒక్కరి సద్వినియోగ పర్చుకోవాలని వీటి వల్ల ధుమ్మూ, దూళిపడి కంటికి ఎలాంటి ప్రమాదం కలగకుండా ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్‌సిబ్బంది ప్రజల్లో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ విధులను నిర్వర్తించాలని సూచించారు. ట్రాఫిక్ విధులు నిర్వర్తించే క్రమంలో ప్రజలు దురుసుగా ప్రవర్తించిన ఎడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్, ఎస్సై మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎస్‌సీ సెంటర్ ప్రారంభం

నార్నూర్, ఏప్రిల్10 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా నార్నూర్ మండలంలోని నడ్డంగూడ గ్రామంలో ఏర్పాటుచేసిన గురువారం కామన్ సర్వీస్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షిషా ప్రారంభించారు. కె.సుమేధ్ యువకుడి పేరుపై మంజూరైంది. ప్రధానమంత్రి ఉపాధికల్పన కార్యక్రమం, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వంశాఖ కింద సహాయం పొందబడింది నడ్డంగూడలో కామన్ సర్వీస్ ఏర్పాటు ద్వారా 12గ్రామాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో లేడిఎం ఉత్పల్‌కుమార్, డీఐసీ జీఎం పద్మ భూషణ్ రాజు, రీజనల్ మేనేజర్ ప్రభుదాస్, సీఎస్‌సీ మేనేజర్ రాహుల్, టీజీబీ మేనేజర్ రాజు పాల్గొన్నారు.

'మాభూమి రథయాత్రను విజయవంతం చేయండి'

తలమడుగు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, అగ్రవర్ణ పేదల రాజ్యస్థాపన కోసం డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టే లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ కోరారు. గురువారం తలమడుగు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. అనంతరం మండల కేంద్రంలో కర పాత్రలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14న ఆదిలాబాద్ డైట్ మైదానంలో బహిరంగ సభ ఉంటుందన్నారు. సబ్బండావర్గాల ప్రజలు భాగస్వామ్యమై మా భూమి రథయాత్ర విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ తలమడుగు మండల, ప్రధాన కార్యదర్శి గంగన్న, శివకుమార్, ప్రేమ్, గోవర్ధన్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కార్యాలయాన్ని సందర్శించిన కేంద్ర బృందం

జైనథ్, ఏప్రిల్10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గల ఐకేపీ కార్యాలయాన్ని గురువారం కేంద్రబృందం సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ డీఆర్‌డీఓ పీడీ రాథోడ్‌రవీందర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 2000లో స్వయం సంఘాలు అన్నిగ్రామాల్లో ఏర్పడ్డాయని చెప్పారు. అన్ని గ్రామాల స్వయం సంఘాల ద్వారా, ఎస్‌హెచ్‌జీ గ్రూపు మహిళలకు బ్యాంక్ ద్వారా రుణాలు మరియు శ్రీనిధి ద్వారా వడ్డీలేని రుణాలు తీసుకొని వివిధ కుటీర పరిశ్రమలను నెలకొల్పి వాటి ద్వారా ఆర్థిక స్వయం సంవృద్ధిని సాధిస్తున్నారని వివరించారు. పలు స్వయం సహాయక సంఘాల పని తీరు పై డీఆర్‌డీఏ పీడీ రవీందర్‌రాథోడ్ వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ రూరల్ డెవలప్ మెంట్ అధికారి కె.అనిల్‌కుమార్, ఆదిలాబాద్ జడ్పీ సీఈఓ జితేందర్‌రెడ్డి, జడ్పీ అదనపు సీఈఓ రాథోడ్‌రాజేశ్వర్, ఏపీఓ గోవింద్‌రావ్, డీపీఎంలు గంగన్న, హేమలత, శేషరావు, ఎంఈఓ జి.శ్రీనివాస్, ఏఓ పూజ, తదితరులు పాల్గొన్నారు.

అర్హులనే లబ్ధిదారులుగా గుర్తించాలి

తలమడుగు, ఏప్రిల్10 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులనే లబ్ధిదారులుగా గుర్తించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. అదేవిధంగా యువతకు ఉపాధి అవకాశాలను కొత్తగా ప్రారంభించిన రాజు యువ వికాస్ పథకం పై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండా గ్రామపంచాయతీలో మరణ ధృవీకరణ పత్రాలను అందించే బాధ్యత పంచాయతీ కార్యదర్శులదేనని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు. ఇందులో ఎంపీఓ వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి ఆలయం వద్ద సీసీ పనుల ప్రారంభం

నేరడిగొండ, ఏప్రిల్10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడూర్ గ్రామంలో గల మహాలక్ష్మి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం సీసీ పనులు గురువారం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఆలయాల అభివృద్ధికి చేస్తానని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయిడి రవి, మాజీ ఎంపీటీసీ ఉప్పు పోశెట్టి, మాజీ ఎంపీటీసీ ఎరెడ్ల చిన్నారెడ్డి, గాదే ఉషన్న, మాజీ ఈఇ చైర్మన్ దరందాస్ మహేందర్, పాల రమణ, సంగు భోజన్న, బొల్శెట్టి రాములు, పాల శంకర్, ఇషాక్, రహిల్ మాలిక్, అసిఫ్, అల్లూరి నవీన్, గద్దం నవీన్, కుంట శంకర్, కొరమశెట్టి చిన్నయ్య, నాయకులు, కార్యకర్తలు, వడూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

దేవుడి మరో రూపమే వైద్యులు

● బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): దేవుడి మరో రూపమే వైద్యులని ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీలో గురువారం జరిగిన క్లాస్ ఆఫ్ 2019 గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు డీఎంఈ నరేంద్రకుమార్‌తో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకొని పట్టాలు అందుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో మంది తల్లిదండ్రులు కష్టంతో తమ పిల్లలను ఉన్నత విద్యబోధనల కోసం సుదూరప్రాంతాలకు పంపిస్తున్నారని, పిల్లలు బాగా చదువుకుని చదువులో రాణించి ఉత్తమ డాక్టర్లు కావాలని అన్నారు. రానున్న రోజుల్లో ఎవరి గ్రామాల్లో వారు ఉచిత వైద్యం అందించాలని కోరారు. డాక్టర్ అనగా దేవుడి తర్వాత ప్రాణదాతలని, అనేకమందికి పునర్జన్మనిచ్చే దేవుళ్లని పేర్కొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి



గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలుపుతున్న నాయకులు



విమల రణదేవి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌అర్బన్, ఏప్రిల్10 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇంధన, గ్యాస్ ధరలను పెంచుతూ పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. గురువారం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని తగ్గించాలని డిమాండ్ చేస్తూ భగత్‌సింగ్ కాలనీలో నిరసన తెలిపారు. ఖాళీ సిలిండర్లు, కట్టెల పొయ్యితో వినూత్నంగా ఆందోళన చేపట్టి కేంద్ర ప్రభుత్వవైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్‌పై సబ్సిడీ ఇస్తామనిచెప్పి ధరలను పెంచిందన్నారు. కార్పొరేట్ బడా వ్యాపారుల కోసం తాపత్రయపడే బీజేపీ ప్రభుత్వానికి పేదల గురించి పట్టడం లేదన్నారు.పెరిగిన ధరలతో ఇప్పటికే సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు అర్.మంజుల, బొజ్జఆశన్న, ప్రభు, ఆశన్న, పూసంసయ, రేణుక, మయూరి, నగేష్, సునిత తదితరులు పాల్గొన్నారు.

విమల రణదేవి అడుగుజాడల్లో నడవాలి

శ్రామిక మహిళల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేసిన దివంగత విమల రణదేవి కృషిచేశారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి అన్నారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో విమల రణదేవి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి సమర్పించి నివాళులర్పించారు. ఆమె చేసిన పోరాటాలను స్మరించుకుంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ కార్మిక వర్గంలో శ్రామిక మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారని విమల రణదేవి గుర్తించారన్నారు. వాటి పరిష్కారం కోసం జీవితాంతం ఉద్యమించారన్నారు. కార్మికవర్గ పోరాటాలతో పాటు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని జైలు కూడా అనుభవించారని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆశన్న, కిరణ్, సీపీఐ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునిత, సీఐటీయూ ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న, అగ్గిమల్ల స్వామి, నవీన్, వెంకటమ్మ పాల్గొన్నారు.

గాలివానకు తెగిన విద్యుత్ తీగలు

తలమడుగు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): గురువారం ఉదయం గాలివాన దుమారానికి విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. చెట్టు విరిగి 33కేవీఅర్లి - టీఫీడర్‌పై బీమ్సరి గ్రామ శివారులో గల వ్యవసాయ భూమిలో పడింది. రెండు స్పాన్ల ఫీడర్‌లైన్ తెగడంతోపాటు ఇన్సులేటర్స్ కూడా ఫెయిలైంది. డిఈ హరికృష్ణ స్పందించి మరమ్మతులు చేపట్టినట్లు విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. స్పందించే సిబ్బందితో కలిసి విద్యుత్‌శాఖ అధికారులతో వెంటనే స్పందించి తెగిపడిన లైన్‌కు మరమతులు నిర్వహించి ఉదయం వరకు ఆ యొక్క ఫీడర్ మీద గల అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించినట్లు అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సతీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



విద్యుత్ తీగలకు మరమ్మతులు చేయిస్తున్న సిబ్బంది

ఇంద్రవెల్లి ఎస్సైగా సాయన్న బాధ్యతల స్వీకరణ

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ఇంద్రవెల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన దుబ్బాక సునీల్ బదిలీపై నిజామాబాద్ వెళ్లగా నిజామాబాద్ జిల్లాలోని రెంజేల్ మండల పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సాయన్న గురువారం ఇంద్రవెల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని విధాలుగా సాయం చేయడానికి తన వంతు కృషి చేస్తానని, మండల ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

పార్టీ శ్రేణులతో మాజీ ఎంపీ సమావేశం

సోనాల, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): సోనాల మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపోతన్న నివాసంలో పార్టీ శ్రేణులతో మాజీ ఎంపీ సోయంబాపురావ్ భేటీ అయ్యారు. ముందుగా మాజీ ఎంపీ సోయంబాపురావ్‌ను పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి కొమురంభీం ప్రతిమ అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ.. పార్టీని బోథ్,సోనాల మండలాల్లో పటిష్టం చేయాలని, ప్రజాప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలన్నారు. మాజీ ఎంపీ వెంట తుల అజయ్‌కుమార్, పన్సూనోటీ గంగాధర్, లోలపు పోశెట్టి, భోజన్న, రామాయిరాము, అమృత్, పాటిల్, శ్రీధర్, నరేందర్, అనిల్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

వధూవరుల వినూత్న నిరసన

ఇచ్చోడ, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముక్రా(కె) గ్రామంలో గురువారం అప్పుడే కొత్త జీవితంలోకి అడుగుపెట్టిన వధూవరులు కాంబ్లె అమోల్, గీతాంజలి వినూత్నంగా నిరసన తెలిపారు. కల్యాణలక్ష్మి పథకంలో భాగంగా ప్రభుత్వం అందిస్తామన్న తులం బంగారం ఏదంటూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఏడాదికి పైగా గడిచిపోయినా ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన తులం బంగారం హామీ ఇంకెప్పుడు ఇస్తారంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. తులం బంగారం హామీ బోగస్ అయ్యిందని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇచ్చి ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలవాలని కోరారు.



ప్లకార్డులతో వధూవరులు

పంట అమ్మేందుకు పడిగాపులు!

(5వ పేజీ తరువాయి...)

అవకాశం ఉందంటున్నారు. దీంతో మద్దతు ధర దక్కదన్న ఆందోళన కన్పిస్తోంది. ఈదురుగాలులతో చేతికొచ్చిన పంట నేలకొరగడంతో పంట కోతకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. చేతికొచ్చిన పంటను చేనులోనే కుప్పలు పోసి అకాలవర్షాల నుంచి కాపాడుకునేందుకు అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. వాతావరణ పరిస్థితులు సహకరించకుంటే దిగుబడులు చేతికొచ్చిన కష్టంగానే ఉంటుందని వాపోతున్నారు. నిత్యంసాయంత్రం,రాత్రి ఈదురుగాలుల బీభత్సం, అకాలవర్షాలకు అవకాశం ఉండడంతో కంటిమీద కునుకు లేకుండానే పోతుందంటున్నారు. రోజులతరబడి పంటను కుప్పలు పోసి ఉంచడతో నాణ్యత కోల్పోతుందని చెబుతున్నారు. ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ఇబ్బందులు ఉండేవి కావంటున్నారు.

త్వరలోనే ప్రారంభిస్తాం..

● ప్రవీణ్‌రెడ్డి (మార్క్‌ఫెడ్ జిల్లా అధికారి)

జిల్లాలో జొన్నపంట చేతికొచ్చింది. పంటను కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఒకటి రెండు రోజుల్లోనే పంట కొనుగోళ్లను ప్రారంభిస్తాం. 8.65 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదట బోథ్ నియోజకవర్గంలో ప్రారంభించి ఆ తర్వాత ఆదిలాబాద్ నియోజకవర్గంలో జొన్నకొనుగోళ్లను చేపడుతాం. రైతులు దళారులకు అమ్ముకుని నష్టపోవద్దు. ప్రభుత్వ కొనుగోళ్ల కేంద్రాలకు తరలించి మద్ధతు ధరను పొందాలి.

నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు : డీఈ

ఇచ్చోడ, ఏప్రిల్10 (ఆంధ్రజ్యోతి): వేసవికాలంలో నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలనే ఉద్దేశంతో కొత్తబ్రేకర్ ప్రారంభించినట్లు విద్యుత్తుశాఖ డీఈ హరికృష్ణ తెలిపారు. గురవారం మండలంలోని నర్సాపూర్ విద్యుత్తు ఉపకేంద్రంలో నర్సపూర్ ఫీడర్‌కు ఏర్పాటుచేసిన కొత్తబ్రేకర్‌ను ఆయన ప్రారంభించారు. రైతులకు ప్రత్యేక కార్యచరణ అవలంబిస్తూ యుద్ధప్రతిపాదికన వ్యవసాయ సర్వీసు కనెక్షన్‌లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట డీఈ టెక్నికల్ ఈదన్న, ఏఈ జాదవ్ రాజు, సిబ్బంది లింగగౌడ్, విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీఎంఐఎస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

మెప్మా డీఎంసీ శ్రీనివాస్

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : ప్రధానమంత్రి ఇంటర్నేషనల్ పథకం(పీఎంఐఎస్) పథకానికి ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆదిలాబాద్ మెప్మా డీఎంసీ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. 21 నుంచి 24 ఏళ్లలోపు యువత అర్హులని, వివరాలకు ఆన్‌లైన్ వెబ్ సైట్‌లో అభ్యర్థులు నమోదు చేసుకోవాలని సూచించారు.

ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

బోథ్, ఏప్రిల్10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గురుదేవ్ నగర్‌తండా మరలపెల్లి గ్రామాల్లో చేపడుతున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీవో రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల పరిసరాలలో చేపడుతున్న ఉపాధిహామీ కార్యక్రమంలో చేపడుతున్న సీసీటీ పనులను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కూలీ డబ్బులు వస్తాయని ఎంపీడీవో కూలీలకు వివరించారు. మరోవైపు కూలీలు ఎండ తీవ్రత వల్ల జాగ్రత్తగా పనులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూలీలు పాల్గొన్నారు.

నేటి నుంచి జొన్నల కొనుగోలు

బోథ్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దన్నూర్ గ్రామంలో శుక్రవారం నేటి నుండి జొన్నలకు ప్రారంభించినట్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సహకార సంఘం డైరెక్టర్ జి. రాజు యాదవ్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిగతా గ్రామాలలో జొన్న పండించే రైతులు క్రయవిక్రయాలకు వసతులు కల్పించినట్లయితే ఆయా గ్రామాలలో సైతం జొన్న పంట కొనుగోలు చేస్తామన్నారు.

భూసార పరీక్ష ఆవశ్యకతపై


బొప్పారం గ్రామంలో అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్‌కుమార్

సోన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : రైతులు ఆర్థికంగా ఎదగాలంటే మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘంలో సభ్యత్వం తీసుకొని గ్రామంలో కనీసం 10 మందికొక సంఘంగా ఏర్పడి దళారుల మధ్యవర్తిత్వం లేకుండా పంట ఉత్పత్తులను అమ్మడం, కొనడం చేయవచ్చు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడీలను పొందవచ్చారు. వచ్చిన లాభాలు గ్రూప్ సభ్యులు సమానంగా పొందవచ్చని, అలాగే భూసార పరీక్షలు చేసుకొని మంచి పంట దిగుబడులు పొందాలని, అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోన్ క్లస్టర్ ఏఈవో ఉమా మహేశ్వరి, ఏపీ మాస్ ప్రతినిధి ఆదిత్య, మంజులాపూర్ మహిళా ఉత్పత్తిదారుల సంఘం అకౌంటెంట్ పద్మ, ఐకేపీ బాధ్యులు సరిత, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి



మినీ ట్యాంక్‌బండ్ అంబేద్కర్ ముందు కట్టెల పొయ్యితో నిరసన తెలియజేస్తున్న దృశ్యం

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలో బీజేపీ మోదీ, సర్కార్ వంట గ్యాస్ ధరలు రూ. 50, పెట్రోల్ రూ. 2 పెంచి ప్రజలపై భారం వేయడాన్ని నిరసిస్తూ, తగ్గించాలని డిమాం డ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ మాస్ లౌన్ పార్టీ (పీఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో గురువారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలో మినీ ట్యాంక్‌బండ్ అంబేద్కర్ ముందు కట్టెల పొయ్యితో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కే. రాజన్న మాట్లాడుతూ.. పెంచిన ధరలు తగ్గించకపోతే అన్ని పార్టీలు సంఘాలతో కలిపి పోరాటం ఉధృతం చేస్తామని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు హెచ్చరించారు. అంతర్జాతీయంగా డీజిల్, గ్యాస్ ధరలు తగ్గిన దేశంలో ధరలు పెంచి ప్రజలపై భారం వేయడం దుర్మార్గమైన చర్య అని ఆరోపణ చేశారు. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపులో భాగంగా నిర్మల్ పట్టణంలో నిరసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ఎం. బక్కన్న, ఆర్. రామలక్ష్మణ్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు రేష్మ, దేవక్క, తదితరులు పాల్గొన్నారు.

గుండంపల్లి.. మౌలిక వసతుల కల్పవల్లి

● రాష్ట్రంలో 25 పురోగతి పంచాయతీల్లో గుండంపల్లికి 5వ స్థానం

● 9 అంశాలపై పనితీరు ఆధారంగా ఎంపిక చేసిన కేంద్రం



దిలావర్‌పూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీలు సాధించిన పురోగతి ఆధారంగా కేంద్ర పంచాయతీరాజ్ శాఖ విడుదల చేసిన 'పంచాయతీ పురోగతి'లో రాష్ట్రంలోని 25 గ్రామ పంచాయతీలకు చోటు దక్కగా ఉమ్మడి జిల్లా నుంచి గుండంపల్లి, దేవుని గూడెం, పెసర కుంటలు ఎంపికయ్యాయి. తొలి పది స్థానాల్లో నిర్మల్ జిల్లా నుంచి గుండంపల్లి 81.28 మార్కులతో 5వ ర్యాంక్ సాధించగా మంచిర్యాల జిల్లా దేవునిగూడెం గ్రామానికి 80.49 మార్కులతో 9వ స్థానం దక్కింది. కొమురంభీమ్ జిల్లా దహెగాం మండలం పెసర కుంటకు 79.54 మార్కులతో 20వ స్థానంలో నిలిచింది.

9 అంశాల పురోగతి ఆధారంగా ఎంపిక..

ప్రధానంగా 9 అంశాలపై సాధించిన పురోగతి ఆధారంగా పంచాయతీల పని తీరును కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. పేదరిక నిర్మూలన, జీవనోపాదుల పెంపు, అనుకూలమైన సౌకర్యాల కల్పన, ఆరోగ్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, పచ్చదనం, సామాజిక భద్రత, సుపరిపాలన, మౌలిక వసతుల కల్పన, మహిళలకు అనుకూలమైన విధానాలు తదితర అంశాలపై గ్రామ పంచాయతీ పని తీరును అంచనా వేశారు.

పురోగతిలో గుండంపల్లి మేటి..

దిలావర్‌పూర్ మండలం గుండంపల్లి సహజంగా వ్యవసాయక గ్రామం. సాధారణంగా ఏ నిర్ణయం తీసుకోవాలన్నా అందరూ కలిసి తీసుకుంటారు. గ్రామాభివృద్ధికి రాజకీయాలను పక్కన పెట్టి అధికారులకు సహకరిస్తారు. అధికారులు సైతం గ్రామాభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేస్తూ పలు ప్రజా ప్రయోజన కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు. ఈ ఒరవడే గుండంపల్లి గ్రామాన్ని జాతీయ స్థాయిలో నిలిపింది.



కంపోస్ట్ ఎరువును రైతులకు విక్రయిస్తున్న పంచాయతీ..



గుండంపల్లి గ్రామంలోని నర్సరీ

గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించారు. పేదలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచారు. శుద్ధ నీరు పంపిణీ జరుగుతోంది. వారానికి ఒకరోజు రక్షిత మంచినీటి పథకాన్ని శుభ్రం చేస్తారు. ప్రతీరోజు గ్రామాన్ని శుభ్రం చేస్తూ, ప్రతీ ఇంటి నుంచి తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నారు. చెత్తతో వర్మీకంపోస్ట్ ఎరువును తయారు చేసి విక్రయిస్తున్నారు. గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో ప్రతీ రోజు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. గ్రామంలోని అంతర్గత రోడ్లన్నింటిని సీసీ రోడ్లుగా మార్చారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామంలో ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేస్తున్నారు. గ్రామ పంచాయతీలో స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేసి గ్రామంలో జరిగే శుభకార్యాలకు ప్లేట్లు, గ్లాసులు, ఇతర సామాగ్రిని అందజేస్తున్నారు. ప్రధానంగా ఈ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అధికారులకు అన్ని విధాల సహకరిస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకవెళ్తున్నారు. గ్రామాభివృద్ధిలో వీడీసీ సభ్యులతో పాటు గ్రామ ప్రజల సహకారం ఎంతో ఉందని ఎంపీవో గోవర్ధన్ అన్నారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో

చోటు దక్కించుకున్న నృత్య కళాకారులకు సర్టిఫికెట్‌ల ప్రదానం

బైంసా, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి కళా వైభవం పేరిట నిర్వహించిన మహా బృంద నాట్య ప్రదర్శనలో పాల్గొన్న బైంసా కళాకారులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్‌లో చోటు దక్కించుకున్నారు. 2023 డిసెంబర్ మాసంలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన సంబంధిత ప్రదర్శనలో బైంసాకు చెందిన శ్రీ నయనం నృత్య కళా నిలయం, శార్వణీ సంగీత నృత్యానికేతన్‌కు చెందిన కళాకారులు పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 7209 మంది కళాకారులు చేపట్టిన మహా బృంద నాట్య ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్‌లో నమోదైంది. గురువారం హైదరాబాద్‌లోని కోఠి ప్రాంతంలో గల తెలంగాణ సారస్వత పరిషత్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ వారు జారీ చేసిన సర్టిఫికెట్స్‌ను భారత్ ఆర్ట్స్ ఆకాడమీ నిర్వాహకులు మహా నాట్య ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులకు అందచేశారు. శ్రీ నయనం నృత్య కళా నిలయం నిర్వాహకురాలు డా. రంగు సౌమ్య సంపత్ తమ నృత్యానికేతన్‌కు చెందిన 30 మంది కళాకారులు తరపున సర్టిఫికెట్స్ స్వీకరించగా మియపురం శ్రీవాణి సారధ్యంలోని శార్వణీ సంగీత నృత్యానికేతన్‌కు చెందిన 11 మంది కళాకారులు సైతం సర్టిఫికెట్స్ అందుకున్నారు. ప్రముఖ నాట్యాచార్యులు శేషుబాబు చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ప్రధానం జరిగింది. ఇందులో నాట్య రంగానికి విశిష్ట సేవలు అందిస్తున్న శ్రీ నయనం నృత్య కళా నిలయం నిర్వాహకురాలు డా. రంగు సౌమ్య సంపత్‌కు భారత్ ఆర్ట్స్ ఆకాడమీ ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహూకరించింది.



జ్ఞాపికలను అందుకుంటున్న బైంసా శ్రీనయనం నృత్యానికేతన్ నిర్వాహకురాలు డా.రంగు సౌమ్య సంపత్

విధులను బహిష్కరించిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు



బాసర ఆర్జీయూకేటీ ప్రధానద్వారం వద్ద కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ధర్నా

బాసర, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లోని ఉన్నత విద్యా మండలి ముట్టడికి ప్రయత్నించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ల అరెస్టుకు నిరసనగా నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీలో పనిచేసే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు గురువారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. విధులను బహిష్కరించి దినమంతా ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నో ఏళ్ల నుంచి పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఉద్యోగ భద్రత కల్పించకుండా జీవో 21తో నూతన నియమాకాలను చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సేవలను గుర్తించి తక్షణమే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు



జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడంలో సోషల్ వెల్ఫేర్ అధికార యంత్రాంగం దళిత జనాభాలో మెజార్టీ మాదిగలను సమన్వయం చేయకుండా వివక్ష పాటిస్తున్నట్లు గురువారం కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ శనిగారపు రవి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దళిత జనాభాలో మెజార్టీ మాదిగలను సమన్వయం చేయకుండా వివక్ష పాటిస్తూ మాల సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వారికి వత్తాసు పలుకుతూ మాదిగల పట్ల అణచి వేత, వివక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారు. కావునా ఉత్సవ కమిటీ నిర్వహణలో మాదిగలకు అవకాశం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతూ అన్యాయం చేస్తున్నారని, మహనీయుల జయంతి ఉత్సవాల్లో జిల్లావ్యాప్తంగా మా ప్రాతినిధ్యం కల్పించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాజు, బుడగ జంగం రాష్ట్ర నాయకులు భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయండి

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : ఎస్ఎఫ్ఐ తెలంగాణరాష్ట్ర ఐదవ మహాసభలను విజయవంతం చేయాలని గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కన్వీనర్ దిగంబర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ నెల 25, 26, 27 తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని తెలిపారు. విద్యార్థుల చేతుల మీదుగా మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ నితిన్, శేఖర్,చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.21 వేలు విరాళం

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంప్లాయీస్ కాలనీల్లో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి ప్రముఖ న్యాయవాది టి.రోషిరెడ్డి రూ. 21 వేలను విరాళంగా అందించారు. గురువారం కాలనీ అధ్యక్షులు విలాస్‌రెడ్డికి అందజేశారు. కాలనీవాసులు న్యాయవాదిని శాలువాతో సత్కరించారు.

ఫోకస్



ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని రత్నాపూర్ గ్రామం



నీటిని తీసుకుని వెళుతున్న ఆదివాసి గిరిజనులు



వ్యవసాయ బావి నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్న రత్నాపూర్ గిరిజనులు



వ్యవసాయ పొలంలో బావి నుంచి తాగునీటిని తీసుకు వస్తున్న చిన్నారులు

పానీ యుద్ధం

● ఆదివాసీ గిరిజనులకు తప్పని నీటి కష్టాలు ● ఆ ఊరికి వ్యవసాయ బావే దిక్కు
● కోడికూయక ముందే బావి వద్దకు పరుగులు ● పట్టింపు లేని అధికారులు

తలమడుగు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): భారత దేశానికి స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా ఇప్పటికీ మారుమూల గిరిజన గ్రామాల ఆదివాసులకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. ప్రభుత్వాలు మారుతున్న, పాలకులు మారుతున్న ఆదివాసుల సమస్యలు ఇప్పటికీ పరిష్కారానికి నోచుకోవడం లేదు. కనీసం తాగునీటి కోసం ఆదివాసి గిరిజనులు కోడి కూయక ముందే పిల్లాపాపలతో బిందెలతో వ్యవసాయ బావుల వద్దకు పరుగులు తీస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం కొండపైన ఉండే రత్నాపూర్ గ్రామస్థులకు ప్రతీ సంవత్సరం తాగునీటి కష్టాలు తప్పడం లేదు. తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఉన్న రత్నాపూర్ గ్రామం కొండపైన ఉంది. ఈ గ్రామంలో వంద ఆదివాసి కుటుంబాలు ఐదు వందల మంది జనాభాతో జీవనం సాగిస్తున్నారు. కానీ వారికి వేసవి కాలం వచ్చిందంటే తాగునీటి కష్టాలు మొదలవుతాయి. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారిన వారి కష్టాలు మాత్రం తీరడం లేదు. బిందెడు నీటి కోసం బండెడు కష్టంతో పిల్లా పాపలతో ఉదయం నాలుగు గంటలకే కోడి కూయక ముందే గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలంలో గల బావి వద్దకు ఊరంతా పరుగులు తీస్తున్నారు. కొంత మంది ఎడ్ల బండతో మరి కొంతమంది మోటార్ సైకిల్ తో ఏమీ లేని వారు నెత్తి పైన బిందెతో కాలినడకతో నీటి కోసం పాని పట్టు యుద్ధం చేయవలసిన పరిస్థితిలు ఏర్పడుతున్నాయి. తాగునీటి సమస్యను పరిష్కరించాలని జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం హయాంలో గ్రామంలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పథకం నీరు సక్రమంగా రావడం లేదన్నారు. వచ్చిన రెండు బిందెల కన్నా ఎక్కువ రావడం లేదు. దీంతో తాగడానికి. తినడానికి స్నానాలకు, పశువులకు ఏమి సరిపోవడం లేదన్నారు. మిషన్ భగీరథ నీరును రెండు పూటలా సరఫరా చేయాలని అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యంగా గ్రామంలో తాగునీటికి ఇబ్బందులు ఎక్కువ ఉండడంతో పెళ్లిలు ఇతర శుభకార్యాలు చేసుకోలేక పోతున్నా మన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యలు ఎక్కువగా ఉండడంతో ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఉపాధి హామీ సీసీ రోడ్డును నిర్మించలేక పోయామన్నారు. అంతేకాకుండా గ్రామంలో తాగునీటి ఇబ్బందులు ఎక్కువ ఉండడంతో గ్రామంలో ఏర్పాటు చేసిన హరితహారం నర్సరీని ఈ సంవత్సరం గ్రామంలో రద్దు చేసి కప్పరి దేవి గ్రామపంచాయతీకి షిఫ్ట్ చేయడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రత్నపూర్ గ్రామానికి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆదివాసి గిరిజనులు కోరుతున్నారు.

● తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం



గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులకు చెప్పిన ఎవరూ పట్టించుకోవడం లేదు. గ్రామానికి వచ్చే మిషన్ భగీరథ నీరు సరిపోవడం లేదు. ఉదయం, సాయంత్రం మిషన్ భగీరథ నీరును సరఫరా చేయాలని అధికారులకు విన్నవించాం.

- పెందూరు రాంబాయి, మాజీ సర్పంచ్, రత్నాపూర్

● 50 ఏళ్ల నుంచి తాగునీటి కోసం పోరాడుతున్నాం



ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం రత్నాపూర్ గ్రామంలో తాగునీటి సమస్య రోడ్డు సౌకర్యం కల్పించాలని 50 ఏళ్లుగా పోరాడుతున్నాం. కాని అధికారులు, నాయకులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో హామీలు ఇస్తున్నారు తప్ప వాటి అమలు పరచడం లేదు.

- పెందూరు మాధవరావు, గ్రామ పెద్ద

● గ్రామంలో నీళ్లు లేక శుభకార్యాలను వాయిదా వేస్తున్నాం



రత్నాపూర్ గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉండటంతో గ్రామంలో జరుపు కోవాల్సిన పెళ్లిళ్లు ఇతర శుభ కార్యాలను వాయిదా వేస్తున్నాం. గ్రామ యువకులకు ఇతర గ్రామాల నుంచి పిల్లలను ఇచ్చేందుకు ఇష్టపడటం లేదు.

- మెస్రం నాగోరావు, గ్రామ పటేల్, రత్నాపూర్

● పశువులకు నీరు లేక ఇబ్బంది పడుతున్నాయి



రత్నపురం గ్రామంలో తీవ్ర నీటి కొరత ఉండటంతో మనుషులతో పాటు పశువులకు నీటి ఇబ్బంది తప్పడం లేదు. పశువులకు నీరు తాగించేందుకు కొండ కింద గ్రామాల వైపు వెళ్లవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గ్రామంలో నిర్మించిన పశు వుల తొట్టి నీళ్ల లేక పగులు తేలింది.

- ఆత్రం సీతారాం గ్రామ పెద్ద, రత్నాపూర్

● ఆదివాసీలు అంటే అధికారులకు చిన్న చూపు



రత్నాపూర్ గ్రామంలో నెలకొన్న సమస్యల ను పరిష్కరించాలని ఐటీడీఏ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఆదివాసీలు ఉంటేనే అధికారులకు చిన్న చూపుగా మారింది. ఇప్పటి వరకు ఐటీడీఏ నుంచి గ్రామానికి ఎలాంటి అభివృద్ధి నిధులు రాలేదు.

- సూర్యబాన్, గ్రామస్థుడు రత్నాపూర్

ఫటా.. ఫట్...

జిల్లాలో మెరుగైన విద్యుత్‌ను అందిస్తున్నాం

● సుదర్శనం, ఎస్ఈ, నిర్మల్



ఆంధ్రజ్యోతి: జిల్లాలో వేసవి దృష్ట్యా కరెంటు సరఫరా ఎలా ఉంది...?

ఎస్ఈ: జిల్లాలో ప్రస్తుతం మెరుగైన విద్యుత్‌ను అందిస్తున్నాం. వేసవిని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే పకడ్బందీ చర్యలు తీసుకున్నాం. ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిన వెంటనే ఆయా కాలనీలు, గ్రామాల ప్రజలకు కరెంటు సరఫరా అంతరాయంపై ముందస్తు సమాచారం ఇచ్చి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపడుతున్నాం. దీంతో జిల్లా వ్యాప్తంగా నాణ్యమైన కరెంటును ఇవ్వగలుగుతున్నాం.

ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం విద్యుత్ వినియోగం ఏ మేరకు పెరిగింది...?

ఎస్ఈ: జిల్లాలో గత నెల రోజులుగా విద్యుత్ వినియోగం పెరిగింది. ప్రస్తుతం 4.114 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం ఉంది. గత సంవత్సరం ఇదే సమయానికి 3.59 మిలియన్ యూనిట్ల వినియోగం ఉండగా, ఈసారి విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగింది.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఏ కనెక్షన్లు ఎన్ని ఉన్నాయి?

ఎస్ఈ: జిల్లా వ్యాప్తంగా మొత్తం విద్యుత్ కనెక్షన్లు 3,51,605 ఉన్నాయి. ఇందులో గృహ విద్యుత్ కనెక్షన్లు 2,41,364, కమర్షియల్ కనెక్షన్లు 29,577, పరిశ్రమలకు సంబంధించి 1,258, చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించి 61 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటితో పాటు జిల్లా వ్యాప్తంగా 73,378 వ్యవసాయ కనెక్షన్లు, అలాగే వీధి దీపాలకు సంబంధించి 4,375, వివిధ ఆలయాలకు సంబంధించి 1,591 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ఇటీవల కొత్తగా ఎల్‌సీ యాప్ తీసుకొచ్చారు. దాని గురించిన వివరాలు తెలపండి?

ఎస్ఈ: విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు ఆన్‌లైన్ ఎల్‌సీ (లైన్ క్లియర్) యాప్‌ను అందుబాటులోకి తెచ్చాము. ఎల్‌సీ తీసుకునే సమయంలో ఈ యాప్ ద్వారా నియంత్రించే అవకాశం ఉంటుంది. ఓ ఫీడర్‌కు మరో ఫీడర్‌కు పంపిణీ వ్యవస్థను మరిచిపోవడం, సమాచార లోపంతో ఉద్యోగులు ప్రమాదాల బారిన పడకుండా ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఎల్‌సీ సమాచారం అధికారులం దరికీ వెంటనే తెలిసిపోతుంది.

● (నిర్మల్, ఆంధ్రజ్యోతి)

వరి కోతలో పద్ధతులు పాటించాలి



కోత దశలోనున్న వరి పైరు

భైంసా, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): యాసంగిలో సాగు చేసిన వరి పంట ప్రస్తుతం కోత దశలో చేరుకుంది. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈ సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను భైంసా మండల వ్యవసాయ అధికారి గణేష్ వివరించారు. వరి కోతలో పద్ధతులు పాటించడం వల్ల నాణ్యత పెరిగి మద్దతు ధర లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.

● వరి కోతకు ముందు పొలంలో నీటి తడి లేకుండా చూడాలి. పొలంలో ఉన్న కల్తి గింజలను ఏరి వేయాలి

● కంకిలోని చివరి గింజ తోడుకునేంత వరకు పంట కోత కోయరాదు. గింజలన్ని బంగారు రంగులోకి వచ్చిన తరువాతే కోతులు మొదలు పెట్టాలి.



వరి కోతలు నిర్వహిస్తున్న కూలీలు



ధాన్యం గింజలను వేరు చేస్తున్న వరి కోత యంత్రం

● ఒక రకం ధాన్యం మరో రకం ధాన్యంతో కలుపొద్దు

● తేమ పూర్తిగా ఆరిన తరువాతే పంటలను కోయించి పొలంలో ఆరబెట్టాలి.

● యంత్రంతో వరి కోసినప్పుడు మొదటి డబ్బను పక్కకు పోసి ఆ తరువాత దబ్బాలను ఒక చోట పోయడం వల్ల ధాన్యం కల్తిని నివారించవచ్చు.

● వరి గింజను సిమెంట్ ప్లాట్ ఫామ్ మీద గాని తెల్ల పట్టమీద గాని ఆరబెట్టాలి. అర బెట్టిన గింజలను కాళ్లతో కలియ దున్నడం వల్ల గింజలోని తేమ త్వరితగతిన గుంజుకొంటుంది.

● గింజలను ఆరబెట్టక పోతే రంగుమారి నాణ్యత తగ్గే అవకాశం ఉంది. ధాన్యంలో మట్టి పెడ్డలు, చెత్తా చెదారం లేకుండా చూసుకోవాలని.

● నిల్వ చేసే ధాన్యం సంచులకు నేల మీద కాకుండా చెక్క బల్లలపై నెట్టు వేయాలి.


● నిలువ చేసిన ధన్యాన్ని ఎలుకలు నాశనం చేయకుండా బస్తాల మధ్య జింక్ పాస్పేట్ మాత్రలు, పురుగుల నివారణకు లీటర్ నీటికి 2 మి.లీ మిలాథియాన్ మందును బస్తాలపై పిచికారి చేయాలి.



యంత్రం ద్వారా జరుగుతున్న వరి కోతలు

సర్టిఫికెట్ల జారీకి సర్వర్ ప్రాబ్లం

● వరుసగా మూడు రోజులు సెలవులు



Weblogic Bridge Message

Failure of Web Server bridge:

No backend server available for connection: timed out after 10 seconds or idempotent set to OFF or me

అంతర్జాలంలో సర్వర్ సమస్య

లక్ష్మణచాంద, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): సర్టిఫికెట్ల (ధ్రువపత్రాలు) జారీకి సర్వర్ ప్రాబ్లం అడ్డంకిగా మారినట్లు తహసీల్దార్ కార్యాలయ వర్గాలు గురువారం వెల్లడించారు. దీనికి తోడు మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా వరుసగా శనివారం, ఆదివారం, సోమవారం సెలవులు రావటంతో ఆశావహులు ఆందోళన చెందుతున్నారు. రాజీవ్ యువ శక్తి, ఇతర పథకాలకు దరఖాస్తు చేయాలంటే కుల, ఆదాయ, ఇతర సర్టిఫికెట్లు అవసరం. వీటి కోసం మీ సేవలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటే సర్వర్ ప్రాబ్లం కారణంగా సరైన సమయానికి జారీ చేయలేక పోతున్నామని సంబంధిత అధికారులు వాపోతున్నారు. కాగా రాజీవ్ యువ శక్తి పథకానికి ఈ నెల 14 చివరి తేదీ కావటం గమనార్హం.

పొన్కల్‌లో కన్నులపండువగా వేంకటేశ్వర కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



హాజరైన వివిధ గ్రామాల భక్తులు



ఉత్సవ విగ్రహాలను తీసుకొస్తున్న అర్చకులు

మామడ, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొన్కల్ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం రోజున మహాలక్ష్మి గోదా సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు విజయ సారథి రామచంద్రచార్యులు దేవతా మూర్తుల విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కల్యాణం తిలకించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ హరీష్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, కోండ్ర రాజారెడ్డి, మాజీ సర్పంచ్ భూమేశ్వర్, గ్రా మస్థులు మంగు లింగన్న, నర్సారెడ్డి, కొరిపెల్లి ముత్యంరెడ్డి, వీడీసీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

గండి రామన్న ఆలయ నిర్వహణపై వీడని నిర్లక్ష్యం

● పని చేయని సీసీ కెమెరాలు ● చోరీకి గురవుతున్న భక్తుల సెల్ ఫోన్లు ● పట్టించుకోని ఆలయ ఈవో



జర దేఖో!!



సాయిబాబా ఆలయ ప్రాంగణంలో పని చేయని సీసీ కెమెరాలు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్‌లోని గండి రామన్న సాయిబాబా ఆలయ నిర్వహణపై రోజురోజుకు అధికారులకు పట్టింపు లేకుండా పోతోంది. ఇప్పటికే ఆలయానికి సోలార్ విద్యుత్‌ను అందజేసే సోలార్ ప్లాంట్ పని చేయకుండా పోగా, తాజాగా ఆలయంతో పాటు ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన చాలా సీసీ కెమెరాలు పని చేయడం లేదు. దీంతో ఆలయ పరిసరాల్లో భక్తులకు సంబంధించిన విలువైన వస్తువులు చోరీకి గురవుతున్నాయి. గత వారం రోజులుగా హనుమాన్ దీక్షపరులు ఆలయ ఆవరణలో సన్నిధానాన్ని ఏర్పాటు చేసుకొని పూజలు చేసుకుంటున్నారు. గురువారం హనుమాన్ భక్తులతో పాటు పలువురు సాయి భక్తులకు సంబంధించిన ఐదు సెల్ ఫోన్లు చోరీకి గురయ్యాయి. విలువైన సెల్‌ఫోన్లు ఏ విధంగా పోయాయో తెలుసుకుందామని బాధితులు సీసీ కెమెరాలు పరిశీలించేందుకు వెళ్లగా, అవి పని చేయడం లేదని గుర్తించారు. దీంతో ఆలయ నిర్వహణ డొల్లతనం మరోసారి బయటపడింది. లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన సీసీ కెమెరా వ్యవస్థను నిర్లక్ష్యం చేయడం వల్ల ఆలయ పరిసరాల్లో జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఆలయ ఈవో స్పందించి సీసీ కెమెరాలను అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

ఆ నాలుగు గ్రామాలకు

రేషన్.. పరేషాన్!

● రేషన్ కావాలంటే 10 కిలోమీటర్లు వెళ్లాల్సిందే!

బోథ్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన నక్కలవాడ, రేండ్లపల్లి, కొత్తపల్లి, లక్ష్మీపూర్ గ్రామాల ప్రజలకు రేషన్ షాప్ అందుబాటులో లేకపోవడంతో రేషన్ కోసం పది కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తుంది. ఫలితంగా గ్రామస్థులు ఉచిత బియ్యం కంటే రవాణాకి ఎక్కువ ఖర్చులు అవుతున్నాయని వాపోతున్నారు.

● రేషన్ షాప్ ఏర్పాటు చేయండి

ఆయా గ్రామాలలో రేషన్ కార్డు దారులకు బియ్యం అందించాలంటే నాలు గు గ్రామాలకు కలిపి ఒక రేషన్ షాపును స్థానికంగానే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తమ గ్రామంలో ఎంతోమంది డీలర్ పోస్టులకు అర్హులు ఉన్నారని పేర్కొంటున్నారు. నూతనంగా నాలుగు గ్రామాలకు కలిసి అందుబాటులో ఉండే విధంగా రేషన్ షాప్ ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

● వర్షాకాలం కోటాను ముందుగానే ఉంచాలి

వర్షాకాలంలో తాము గ్రామం విడిచి బయటకు వెళ్లడం కష్టంగా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. రోడ్డు సౌకర్యం లేక పోవడంతో బురదలో వెళ్లవలసి వస్తుందని అంటున్నారు. అయితే పది సంవత్సరాల క్రితం రేషన్ బియ్యం కోసం వెళ్లి ఇరువురు నక్కలవాడ వాగు దాటుతూ కొట్టుకుపోవడం జరిగిందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. అధికారులు తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వర్షాకాలం కోటాను ముందుగా ఇవ్వడం లేదా అందుబాటులో స్టాక్ ఉంచాలని కోరుతున్నారు.





పాత ఎల్లాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ధాన్యం కొనుగోళ్లలో.. దళారీ వ్యవస్థకు చెక్

- పంట చేతికి వచ్చే లోపే ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు
- జిల్లా వ్యాప్తంగా 307 ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- ఈ నెల 15వ తేదీ లోపు ప్రారంభోత్సవాలు పూర్తి కావాలని ప్రభుత్వం ఆదేశం
- ప్రభుత్వ ఆదేశాలతో కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి సర్వం సిద్ధం చేస్తున్న యంత్రాంగం
- ఖానాపూర్ మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నిర్మల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : ఆరుగాలం శ్రమించి అన్నదాత పండించిన పంటను అమ్ముకునే సమయంలో తలెత్తే ఇక్కట్లను ఆదిలోనే తుంచేయాలని తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసింది. జిల్లాలో పుష్కలమైన నీటి వనరులు ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంత రైతాంగం ప్రధానంగా పండించే పంట అయిన వరి కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచాలని అధికార యంత్రాంగానికి ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ అయిన నేపథ్యంలో జిల్లాలోని నిర్మల్, ముథోల్, ఖానాపూర్ మూడు నియోజకవర్గాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించేందుకు అధికార యంత్రాంగం సిద్ధం అవుతోంది. పంట చేతికి వచ్చే లోపే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలాగా అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తోంది.

జిల్లా వ్యాప్తంగా 307 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

జిల్లాలో ఈ యాసంగిలో అన్నదాతలు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం 307 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ 307 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నరకం ధాన్యం కొనుగోలు చేసేందుకు 122 కొనుగోలు కేంద్రాలను, దొడ్డురకం ధాన్యం కొనుగోలు చేసేందుకు 185 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లాలో ఇప్పటికే ఐకేపీ ఆధ్వర్యంలో 97 ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు. జీసీసీ ద్వారా ఐదు కొనుగోలు కేంద్రాలను నిర్వహించనున్నామని మిగతా కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ డీసీఎంఎస్‌ల ద్వారా నిర్వహించనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

అందుబాటులో ఏడు లక్షల గన్ని బ్యాగులు

ఈ యాసంగిలో జిల్లా వ్యాప్తంగా సాగు చేసిన వరి పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణకు ఉపయోగించేందుకు ప్రస్తుతం ఏడు లక్షల గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లా మొత్తం 307 కొనుగోలు కేంద్రాలలో 22 లక్షల గన్ని బ్యాగుల అవసరం ఉంటుందని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇదివరకే ఏడు లక్షల గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్న నేపథ్యంలో మరో 15 లక్షల గన్ని బ్యాగులను కొనుగోలు కేంద్రాల ప్రారంభం నాటికి అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నెల 15వ తేదీ లోపు ఎట్టి పరిస్థితుల్లో జిల్లావ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాలన్నింటిని ప్రారం భించాలనే లక్ష్యంతో ఉన్న అధికారులు ఆ సమయంలోపు గన్ని బ్యాగు లను అందుబాటులోకి తెస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుమార్లు గన్ని బస్తాలు లేక కొనుగోలులో జరిగిన జాప్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి ఆ సమస్య తలెత్తకుండా ముందస్తుగా ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు.

దళారీ వ్యవస్థకు చెక్ పెట్టేందుకు ముందస్తుగా ప్రారంభం

ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలు గతంలో ఆలస్యంగా ప్రారంభించడంతో ముందస్తుగా పంట చేతికి అందిన అన్నదాతలు తాము చేసిన అప్పులను తీర్చుకునేందుకు ధాన్యాన్ని దళారులకు విక్రయించేవారు. ఇలా విక్రయించడం ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసే దళారులు ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర కంటే తక్కువ డబ్బులను రైతులకు ఇస్తూ ధాన్యం కొనుగోలు చేసి లబ్ధిపొందేవారు. తమ అవసరాలు తీర్చుకునేందుకు ధాన్యం దళారులకు విక్రయించే పలువురు రైతులు మద్దతు ధరను కోల్పోయి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకొని నష్టాలబాట పట్టేవారు. ధాన్యం కొనుగోళ్లలో ఇక దళారీ వ్యవస్థకు చెక్ పెట్టాలని భావించిన తెలంగాణ ప్రభుత్వం పంట చేతికి రాకముందే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంచాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 15వ తేదీలోపు 307 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. యాసంగి పంట చేతికందే సమయానికి వాతావరణం సైతం ప్రతికూలంగా మారే పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో రైతన్నకు ఎటువంటి ఇక్కట్లు కలుగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందస్తుగా ప్రారంభిస్తున్నట్లు అధికార యంత్రాంగం చెబుతోంది. ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. నిర్మల్ డీఎం, ఆర్డీవో, స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్ తదితరులు హాజరై ఈ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పాత ఎల్లాపూర్ తరహాలోనే జిల్లా వ్యాప్తంగా సైతం రానున్న ఐదు రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా అధికార యంత్రాంగం చెబుతోంది.

15 లోపు జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం

● సుధాకర్, సివిల్ సప్లై డీఎం, నిర్మల్

జిల్లాలో రైతులకు ధాన్యం విక్రయించేందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఈ నెల 15వ తేదీలోపు జిల్లా వ్యాప్తంగా 307 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం. గురువారం ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాం. అదే స్ఫూర్తితో జిల్లా వ్యాప్తంగా మరో ఐదు రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం. ధాన్యం కొనుగోళ్లకు కావలసిన 22 లక్షల గన్ని బ్యాగులను ఈ నెల 15వ తేదీ లోపు సిద్ధంగా ఉంచుతాం.

ఖానాపూర్ మండలంలో దొంగల బీభత్సం

పట్టణ శివారులోని వీరబ్రహ్మేంద్ర స్వామి, తర్లపాడ్‌లోని అగ్గిమల్లన్న స్వామి ఆలయాల్లో చోరీ



తర్లపాడ్ గ్రామంలో దొంగతనం జరిగిన అగ్గి మల్లన్న ఆలయాన్ని పరిశీలిస్తున్న ఎస్సై రాహుల్, గ్రామస్థులు

ఖానాపూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్ మండలంలో మరోసారి దొంగలు బీభత్సం సృష్టించారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో మండలంలోని రెండు దేవాలయాల్లో చోరీకి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళ్తే ఆయా ఆలయ కమిటీలు తెలిపిన కథనం ప్రకారం... పట్టణ శివారులోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి హుండీని పగలగొట్టి అందులోని నగదును అపహరించినట్లు ఆలయ కమిటీ బృందం తెలిపింది. హుండీలో సుమారు 10 నుండి 12 వేల రూపాయల వరకు నగదు ఉంటుందని వారు పేర్కొన్నారు. హుండీని పగలగొట్టడంతో పాటు గాయత్రి మాత ఆలయంలో, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల తాళాలు పగలగొట్టి గర్భగుడిలోని మూల విరాట్‌లకు అలంకరించిన 9 గ్రాముల బరువు కలిగిన ఆరు బంగారు పుస్తెలు, ఎనిమిది గ్రాములు బరువు కలిగిన బంగారు గొలుసు సహా 50 గ్రాములు విలువ చేసే వెండి ఆభరణాలు అపహరించుకుపోయినట్లు ఆలయ కమిటీ బృందం వెల్లడించింది. తర్లపాడ్‌లోని శ్రీ అగ్గి మల్లన్న స్వామి ఆలయంలో బుధవారం రాత్రి జరిగిన దొంగతనంలో రెండు మాసాలు విలువ చేసే బంగారు పుస్తెలు, రెండు వెండి తొడుగులు, స్వామివారి వెండి కోర మీసాలు, వెండి విగ్రహాలు, వెండి గుర్రము అపహరించుకుపోవడంతో పాటు ఆలయంలో హుండీని సైతం పగలగొట్టి నగదును అపహరించుకుపోయినట్లు ఆలయ కమిటీ బృందం తెలిపింది. గత 28 రోజులుగా ఆలయ హుండీని తెరవలేదని సుమారు 12 నుంచి 15 వేల వరకు నగదు ఉండవచ్చని ఆలయ కమిటీ బృందం పేర్కొంది. వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో జరిగిన దొంగతనంలో బంగారు, వెండి ఆభరణాలు సహా అపహరించబడిన నగదు విలువ మొత్తం 1,72,000ల వరకు ఉంటుందని, తర్లపాడ్‌లోని అగ్గిమల్లన్నస్వామి ఆలయంలో జరిగిన దొంగతనంలో బంగారు, వెండి ఆభరణాలు హుండీ డబ్బులు సహా మొత్తం అపహరణకు గురైన వస్తువుల విలువ మొత్తం రూ. 40,000లకు పైగా ఉంటుందని ఆలయ కమిటీ బృందం తెలిపింది. ఈ రెండు ఆలయాల్లో జరిగిన దొంగతనాలలో అపహరణకు గురైన మొత్తం విలువ రూ. 2 లక్షల 12 వేల పై చిలుకు ఉంటుందని ఆలయ కమిటీలు తెలిపారు. దొంగతనం జరిగిన ఆలయాలను ఖానాపూర్ ఎస్సై రాహుల్‌గైక్వాడ్ పరిశీలించారు. నిర్మల్‌నుండి ప్రత్యేకంగా క్లూస్ టీమ్‌ను పిలిపించి ఘటన స్థలంలో ఆధారాలను సేకరించారు. జరిగిన రెండు దొంగతనం ఘటనలపై కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ తెలిపారు.

సర్టిఫికెట్ల జారీకి సర్వర్ ప్రాబ్లం

లక్ష్మణచాంద, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : సర్టిఫికెట్ల (ధ్రువపత్రాలు) జారీకి సర్వర్ ప్రాబ్లం అడ్డంకిగా మారినట్లు తహసీల్దార్ కార్యాలయ వర్గాలు గురువారం వెల్లడించారు. దీనికి తోడు మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా వరుసగా శనివారం, ఆదివారం, సోమవారం సెలవులు రావటంతో ఆశావాహులు ఆందోళన చెందుతున్నారు. రాజీవ్ యువ శక్తి, ఇతర పథకాలకు దరఖాస్తు చేయాలంటే కుల, ఆదాయ, ఇతర సర్టిఫికెట్లు అవసరం. వీటి కోసం మీ సేవలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటే సర్వర్ ప్రాబ్లం కారణంగా సరైన సమయానికి జారీ చేయలేకపోతున్నామని సంబంధిత అధికారులు వాపోతున్నారు. కాగా రాజీవ్ యువశక్తి పథకానికి ఈ నెల 14 చివరి తేదీ కావటం గమనార్హం.

అకాల వర్షం.. ఆందోళనలో రైతులు



కుంటాలలో మొక్కజొన్న కుప్పపై కవర్లు కప్పుతున్న రైతులు

కుంటాల, ఏప్రిల్, 10 : (ఆంధ్రజ్యోతి) : మండలంలో గురువారం సాయంత్రం అకాలవర్షం కురిసింది. అప్పటికే కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడ్డారు. ఒక్కసారిగా గాలి, వాన ఉరుములు మెరుపులతో వర్షం రావడంతో కుప్పలపై వేసిన టార్పలిన్‌లు గాలికి చిందరవందర అవడంతో కల్లాల్లో ఉన్న జొన్న, మొక్కజొన్న తదితర పంటలు తడిశాయి. మండలంలోని పెంచికల్‌పాడ్ గ్రామంలో వడగళ్ల వాన కురిసింది. గత కొద్ది రోజుల నుంచి ఆకాశం మబ్బులతో ఉంటూ వర్షాలు కురుస్తుండడంతో రైతన్నలకు కంటిమీద కుణుకు లేకుండా పోయింది. ప్రస్తుతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో మొక్కజొన్నను ఎంతో కొంత మద్దతు ధరకు తక్కువైనా దళారులకు విక్రయించుకుంటున్న రైతులు జొన్న పంటను కొనేవారు లేకపోవడంతో అకాల వర్షాల మూలంగా ప్రతిరోజు పంటలను వర్షం దాటి నుండి కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి రైతులు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు.

లక్ష్మణచాందలో ..

లక్ష్మణచాంద, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఓ మోస్తారుగా అకాల వర్షం కురిసింది. గంటకు 10 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. 42 డిగ్రీలు ఉన్న ఉష్ణోగ్రత 39 డిగ్రీలకు పడిపోయి వాతావరణం చల్లబడింది. మొక్కజొన్న, పసుపు తదితర పంటలను కాపాడుకోవడటానికి రైతులు టార్పాలిన్లతో ఉరుకులు పరుగులు పెట్టారు.

నర్సాపూర్(జి)లో..

నర్సాపూర్(జి), ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తురాటి, తదితర గ్రామాల్లో గురువారం తెల్లవారు జామున మోస్తారు వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ, ఉక్కపోతతో ఉన్న వాతావరణం ఒక్కసారిగా చల్లబడి సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో కల్లాల్లో మొక్కజొన్న, జొన్నధాన్యం ఆరబోసిన రైతులు టార్పాలిన్ కవర్లతో కల్లాల వైపు పరుగులు తీశారు. ఈ వర్షంతో ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగింది.

మిశ్రమ వాతావరణంతో జనం ఉక్కిరిబిక్కిరి

● జిల్లాలో అర్ధరాత్రి పలుచోట్ల చిరుజల్లులు ● పొద్దంతా తీవ్ర ఉక్కపోత

ఖానాపూర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో బుధవారం రాత్రి నుండి మిశ్రమ వాతావరణం నెలకొంది. బుధవారం అర్ధరాత్రి జిల్లాలోని పలుచోట్ల ఈదురు గాలులతో కూడిన చిరుజల్లులు కురిశాయి. గురువారం తెల్లవారింది మొదలు భానుడు తన ప్రతాపాన్ని ప్రదర్శించాడు. రాత్రి వేళ పలుచోట్ల చిరుజల్లులు కురియడం తెల్లవారక తీవ్రమైన ఎండ ఉండడంతో ఈ మిశ్రమ వాతావరణానికి ప్రజలు అల్లాడిపోయారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి తీవ్రమైన ఉక్కపోత నెలకొనడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. నిర్మల్ జిల్లాలో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. తానూర్, పెంబి, దస్తురాబాద్ మండలాల్లో బుధవారం అర్ధరాత్రి వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా 0.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

ఆశా కార్యకర్తలను సన్మానించిన డీఎంహెచ్‌వో రాజేందర్



నర్సాపూర్(జి), ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచేలా చర్యలు తీసుకున్న సందర్భంగా ఆశా కార్యకర్తలు సవిత, రుక్మిణి, మమతలను జిల్లా వైద్యశాఖ అధికారి రాజేందర్ గురువారం ఘనంగా సన్మానించారు. ధ్రువ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రమోద్‌చంద్ర, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక శిబిరాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి



ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల ఎంపిక శిబిరాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల కోసం (యూడీఐడీ) ఎంపిక శిబిరాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల కోసం అర్హుల ఎంపిక శిబిరాన్ని అదనపు కలెక్టర్ సందర్శించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో యూడీఐడీ కార్డుల మంజూరుకు రెండు రోజులపాటు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేడు దృష్టిలోపం ఉన్న దివ్యాంగులకు శిబిరం నిర్వహించామని, శుక్రవారం ఆర్థోపెడిక్ విభాగపు దివ్యాంగులకు శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రేపటి శిబిరానికి స్లాట్‌లు ఎంపిక చేసుకున్న వారంతా తప్పకుండా హాజరు కావాలన్నారు. ఈ రోజు శిబిరానికి 20 మంది దివ్యాంగులకు స్లాట్‌బుక్ చేసుకోగా, వారిలో 12 మంది మాత్రమే శిబిరానికి హాజరైనట్లు తెలిపారు. హాజరు కాని 8 మంది దివ్యాంగులు మళ్లీ శిబిరాన్ని ఏర్పాటు చేసినప్పుడు ముందుగా స్లాట్‌లను ఎంపిక చేసుకొని రావాలని సూచించారు. దివ్యాంగులకు వారి సహాయకులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా శిబిరంలో అన్ని వసతులను కల్పించాలన్నారు. తాగునీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. వైద్యులంతా దివ్యాంగుల వైకల్య ధ్రువీకరణ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డా. గోపాల్‌సింగ్, అధికారులు సృజన్‌రెడ్డి, వైద్యులు, దివ్యాంగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వాటర్‌షెడ్ యాత్రను ప్రారంభిస్తున్న అడిషనల్ కలెక్టర్

అందరూ ప్రకృతిని కాపాడాలి


మామడ, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మారుతున్న ప్రకృతిని కాపాడాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. గురువారం రోజున మండలంలోని కొరటికల్ గ్రామంలో వాటర్‌షెడ్ బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడుకోవాలని, మామడ మండలం నీటి వనరుల వినియోగంపై అగాహన కోసం ఏర్పాటు చేసిన వాటర్ షెడ్ బస్సు యాత్రను విజయవంతం చేయాలన్నారు. భవిష్యత్తు తరాల కోసం నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీనివాస్, డీఎల్పీవో అజీజ్‌ఖాన్, ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, సిబ్బంది, మాజీ సర్పంచ్‌లు భోజవ్వ, బాపురెడ్డి, నల్ల లింగారెడ్డి, ఏలేటి చిన్న లింగారెడ్డి, గ్రామస్థులు, రైతులు ఉన్నారు.

లబ్ధిదారులకు త్వరలో డబుల్ బెడ్ రూమ్‌ల కేటాయింపు

● ముథోల్ ఎమ్మెల్యే పవార్ రాంరావ్ పాటిల్



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పవార్ రాంరావ్ పాటిల్ తదితరులు



గొల్లమాడ గ్రామస్థులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

భైంసా, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కేంద్రమైన భైంసాలోని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు త్వరలో గదులను కేటాయిస్తామని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ పేర్కొన్నారు.గురువారం డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయం వద్ద రూ.1.7 కోట్లతో చేపట్టనున్న మౌళిక వసతులు కల్పన పనులను ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రూ 80 లక్షతో తాగు నీటి వ్యవస్థ, రూ.90 లక్షతో డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఇతర వసతుల కల్పనకు వెచ్చించనున్నట్లుగా వెల్లడించారు, గత పాలకుల బాధ్యతారాహిత్య వైఖరి విధానాలు, నిర్లక్ష్యపూరిత చర్యల మూలంగా డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయాలు పూర్తయినప్పటికి మౌళిక వసతుల కల్పనను విస్మరించారని ఆరోపించారు. దీంతో సంవత్సరాల తరబడి లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపులు జరుగలేదని తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వం మౌళిక వసతుల కల్పనకు అవసరమైన మేర నిధులు కేటాయించిందన్నారు. నిధులు సరిపోని పక్షంలో మరిన్ని నిధుల మంజూరికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని వెల్లడించారు. గడువులోగా మౌళిక వసతుల కల్పన పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. పనులన్నీ పూర్తయిన పిదప లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింప ప్రక్రియ జరుగనుందని వివరించారు. ఇందులో అర్‌అండ్‌బీ ఈఈ అశోక్ కుమార్, డీఈ సునీల్, ఏఈ విశాల్, మున్సిపల్ మాజీ చైర్మన్ బి, గంగాధర్, బీజేపీ భైంసా పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్, పీఏసీఎస్ డైరెక్టర్ వడ్నపు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గౌతం పింగ్లే, పార్టీ ప్రతినిధులు రావుల రాము, గాలి రాజుతో పాటు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు,

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నర్సాపూర్(జి), ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరమని బీజేపీ పార్టీ ఎమ్మెల్యే రామారావు అన్నారు. నర్సాపూర్(జి) మండలంలోని గొల్లమాడ గ్రామానికి చెందిన ఉట్నూర్ లక్ష్మీ, తోట ప్రజ్ఞాన్, లక్ష్మణ్ సాకారం, అరుణ మోహన్ రావు, అయిట్ల మురళి లబ్ధిదారులకు గురువారం భైంసాలోని తన నివాసంలో చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాశెట్టి విజయ్, అరవింద్ ఉన్నారు.

కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరిన స్వాములు

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన హనుమాన్ స్వాములు అయ్యప్ప ఆలయం నుంచి కొండగట్టుకు గురువారం పాదయాత్రగా వెళ్లారు. మూడు రోజులపాటు పాదయాత్రగా వెళ్లి హనుమాన్ జయంతి నాటికి కొండగట్టు చేరుకోనున్నట్లు స్వాములు రాంబాబు, గంగాధర్, ప్రవీణ్ తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

భైంసా రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : భైంసా పట్టణంలోని గోపాల్ నగర్‌కు చెందిన బి. రాజు(32) అనే వ్యక్తి గురువారం రాత్రి 2 గంటల సమయంలో వానల్‌పాడ్ గ్రామం నుంచి నడచుకుంటూ తిమ్మాపూర్ వైపు వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడ మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై శంకర్ తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కౌట్ల(కే) గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పుష్కారి నర్సారెడ్డి తండ్రి గంగారెడ్డి ఇటీవల స్వర్గస్తులయ్యారు. గురువారం ఉమ్మడి మండల పరిషత్ అధ్యక్షుడు బీజేపీ నాయకులు సత్యనారాయణగౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బోరిగాం మాజీ సర్పంచ్ రాజారెడ్డి, ముజ్గి మాజీ ఉప సర్పంచ్ ముత్యం, నాయకులు రాజన్న, శ్రీనివాస్ రెడ్డి, మధు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద ఎస్సైగా రహమాన్ మాలిక్



లక్ష్మణచాంద, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మండల నూతన ఎస్సైగా రహమాన్ మాలిక్ గురువారం బాధ్యతలు చేపట్టారు. 2020 బ్యాచ్‌కు చెందిన రహమాన్ భైంసా టౌన్ స్టేషన్ లోను, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ)లోను, సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్)లోను ఎస్సైగా విధులు నిర్వహించారు. ఆ తరువాత భైంసా రూరల్ ఎస్సైగా పని చేసిన ఆయన ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇదివరకు ఇక్కడ ఎస్సైగా పని చేసిన సుమలత గత నెల 15వ తేదీన నిర్మల్‌లోని భరోసా కేంద్రానికి బదిలీపై వెళ్లగా ప్రొబేషనల్ ఎస్సైగా పని చేస్తున్న జుబేర్ ఏప్రిల్ 9 వరకు ఇన్‌చార్జి ఎస్సైగా బాధ్యతలు నిర్వహించారు. ఆ తరువాత రహమాన్ మాలిక్ ఎస్సైగా పూర్తి బాధ్యతలు తీసకున్నారు. కాగా పలువురు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

110 రోజులు దాటిన రైతు పోరాటం

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వ శాపంతో ఎకరం మన భూమి కోల్పోయిన గిరిజన రైతులు కలెక్టర్ కార్యాలయం ముందు 110 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నట్లు గురువారం వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు డాకూర్ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆ రైతు కుటుంబం పొర్లు దండాలతో నిరసన తెలిపి కలెక్టర్‌ను కలిస్తే కలెక్టర్ మార్చి 20వ తేదీ నాడు మీ భూమి దగ్గరికి వస్తామని, మీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పినటువంటి మాటలను మర్చిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగారాం, బాధిత రైతు కుటుంబ సభ్యులు జాదవ్ గణేష్, మనీషా పాల్గొన్నారు.